## ధరణి వల్ల గుంట కూడా పోదు



హనుమకొండ చౌరస్తా : రాష్ట్రంలో కాంగ్రెస్ ఇస్తానన్న మూడు గంటల కరెంటు ఒక అర ఎకరానికి కూడా సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లను పెట్టి నీళ్లు ఇవ్వడం అంటే ఐదు రూపాయల ఖర్చుకు 10 రూపాయలు పెట్టినట్లే. 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమైంది. ఏ రాష్ట్రంలో లేని విధంగా మనకు కేసీఆర్ కరెంట్ ఇస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు ఎదుర్కొన్నాం. మళ్లీ ఆ రోజుల్లో తెచ్చుకోవద్దు. 24 గంటల కరెంటు ఇవ్వడం ఒక్క కేసీఆర్‌కే సాధ్యం. ధరణి వల్ల ఇవాళ ఒక్క గుంట కూడా పోని పరిస్థితి కల్పించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడంతో భూమి భద్రంగా ఉంటోంది. ఇందుకు కేసీఆర్‌కు రుణపడి ఉండాలి.

**- శ్రీరాములు సుదర్శన్, రైతు, గణేశ్‌నగర్**

## 3 గంటల కరెంటెట్ల సరిపోతది?



ఎల్కతుర్తి : ఎవుసానికి ఇప్పుడిస్తున్న 24 గంటల కరంటుతో ఏ బాధ లేకుండా పంటలు సాగు చేసుకుంటున్నం. మళ్ల ఎన్కటిలెక్క 3 గంటల కరంటే సరిపోతదనడం సరికాదు. పదేండ్ల క్రితం నీళ్లు లేక, కరంటు రాక పొలాలు ఎండిపోయిన రోజులింకా మాకు గుర్తున్నాయి. రాత్రి, పగలు కరంటు ఎప్పుడు పోతదో తెల్వక మోటర్ల కాడనే కావలి కాసినం. సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేసిన రోజులు యాది ఉన్నాయి. 3 గంటల కరంటు అని కాంగ్రెస్ అంటే మల్ల రైతులు పొలాలను విడిచిపెట్టి రోడ్డెక్కాల్సి వస్తది. 10 హెచ్‌పీ మోటర్లు రైతులు కొనాలంటే సాధ్యం కాదు. ఇప్పుడు ఫుల్ కరంటు, నీళ్లతో పంటలు పండించుకుంటున్నం. రైతులంతా ఆలోచించి ఓటు వెయ్యాలే.

**- మాచర్ల శ్రీధర్, రైతు, వీరానారాయణపూర్**





పార్టీలో చేరిన నాయకులతో దాస్యం వినయ్ భాస్కర్

## సీపీఐ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

హనుమకొండ, నవంబర్ 21 : బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం 30 మంది సీపీఐ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో 63వ డివిజన్ ఏఆర్ఆర్ కాలనీ సీపీఐ కార్యదర్శి రామంచ సారంగపాణి, కాజీపేట కార్యదర్శి గంగారపు శంకర్, సమితి సభ్యులు పస్కుల ఉపేందర్, జెరిపోతుల కర్ణాకర్, ఉస్మాన్, రాజు, రాజా సాహెబ్, కిరణ్ కుమార్, మొగిలి, వెంకటేశ్, నరేశ్, గణేశ్ ఉన్నారు.

## దాస్యం వినయ్‌భాస్కర్‌కే మాదిగల మద్దతు

హనుమకొండ చౌరస్తా/కాజీపేట/మడికొండ, నవంబర్ 21: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కే మాదిగలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య తెలిపారు. మంగళవారం పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో వరంగల్ అధ్యక్షుడు బొట్ల రమేశ్, రాష్ట్ర కార్యదర్శి కాయిత ప్రసాద్ మాదిగ, జిల్లా కార్యదర్శి కొట్టె శ్రావణ్ మాదిగ, తాటికాయల యాకయ్య మాదిగ, బి.చిన్న, డి.శ్రావణ్, దేవరకొండ శ్రావణ్ పాల్గొన్నారు.అలాగే, కాజీపేట పట్టణ జాంబవ మాదిగ సంక్షేమ సంఘం వచ్చే ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ మేరకు 62వ డివిజన్‌లో వినయ్‌భాస్కర్‌కు సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రవి ఆధ్వర్యంలో తీర్మాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిరపాక కుమార్, కార్యదర్శి రామగిరి రాంచందర్, సహాయ కార్యదర్శి సిలివేరు మల్లికార్జున్, సభ్యులు కాళేశ్వరం శ్రీకాంత్, సిరిపాక ప్రదీప్, బంగారు నవీన్, దుప్పటి పురుషోత్తం, కొండేటి సునంద్, మనోహర్, మధు, మల్లికార్జున్, కరుణ్, రేణుక, మాలతి, రాధ, ఎలీషా, శాంత, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల సంఘాల జేఏసీ మద్దతు

హనుమకొండ, నవంబర్ 21 : పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు తెలంగాణ రాష్ట్ర మాల సంఘం జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, కన్వీనర్ నల్లాల కనకరాజు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. మాల కులస్తులంతా సంఘటితమై దాస్యం వినయ్‌భాస్కర్‌కు ఓటు వేసి, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ గుడిమల్లె వినోద్ కుమార్, కోచైర్మన్ గడ్డం సత్యనారాయణ, వైస్ చైర్మన్లు నాను, అనిల్ పాల్గొన్నారు.

## ఎన్నికలను జయప్రదం చేయడమే లక్ష్యం : సీపీ

సుబేదారి, నవంబర్ 21 : ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించడమే లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. ఎన్నికల్లో భాగంగా వచ్చిన కేంద్ర పారామిలటరీ బలగాలతో ఆయన మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల జీవన విధానం, భౌగోళిక స్థితిగతులను వారికి వివరించారు. పారా మిలటరీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. త్వరలో మరిన్ని కేంద్ర బలగాలు రానున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు సుజిత్‌కుమార్, సరిహద్దు భద్రతా విభాగం కమాండెంట్ ముఖేశ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్‌రెడ్డి, రమేశ్‌కుమార్, అర్ముడ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య, కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

# కుల వృత్తులను కాపాడుకుందాం

- **పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్**
- **పలు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు**




హనుమకొండ : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 21 : మరుగునపడ్డ కుల వృత్తులను కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్పొరేటర్ ఎలుకంటి రాములు అధ్యక్షతన జరిగిన నాయీ బ్రాహ్మణ సంఘం, ఆటో, ట్రాలీ, జీప్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులంతా వినయ్ భాస్కర్‌కు తమ మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కుల వృత్తుల వారిని కాపాడుకుంటామన్నారు. వారి ఆర్థికాభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నాయీ బ్రాహ్మణులు నిలదొక్కుకొనేందుకు బీసీ బంధుతో పాటు సెలూన్లకు 200 యూనిట్లు విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే, డ్రైవర్లకు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, మాజీ కార్పొరేటర్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, ఆర్టీఏ సభ్యులు కాటాపురి రాజు, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జంపాల ప్రభాకర్, కాజీపేట గూడ్స్, ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలువేరు మహేశ్, తెలంగాణ జీప్ యూనియన్ ఉపాధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, నాయకులు సదానందం, తిరుపతి, సుధాకర్, సుదర్శన్, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్, సూరయ్య, రాజు, నాగరాజు, రాజేశ్, రాములు, బాలయ్య పాల్గొన్నారు.

**కుల బాంధవులకు అండగా ఉంటా**

కాజీపేట/హనుమకొండ : మున్నూరు కాపు కుల బాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తానని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు, 61వ డివిజన్ పరపతి సంఘం ప్రముఖులు, డివిజన్ కార్యవర్గం సమష్టిగా దాస్యం వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతును తెలిపాయి. ఈ సందర్భంగా పలువురు మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కుల బాంధవుడు దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, పేరుకారి శ్రీధర్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు బాసాని నర్సింగరావు, కోండ్ర నర్సింగరావు, ఆకుల కుమార్, సుంకరి వేణుగోపాల్, నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 51,57 డివిజన్‌లోని మున్నూరు కాపులు దాస్యం వినయ్ భాస్కర్‌కు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీలోని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి దాస్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుంటామని జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య తెలిపారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడు మేడిపల్లి శోభన్‌బాబు, గౌరవ సలహాదారుడు చింతల రాజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



కాజీపేట : ప్రశాంత్‌నగర్‌లో వినయ్‌భాస్కర్‌ను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

# కార్మిక పక్షపాతి దాస్యం వినయ్‌భాస్కర్

- **కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**
- **నగరంలో బీఆర్ఎస్ ప్రచారం**

కాజీపేట, నవంబర్ 21 : అన్ని రంగాల కార్మికుల పక్షపాతి దాస్యం వినయ్‌భాస్కర్ అని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. కాజీపేట రైల్వే ఈఎల్ఎస్ షెడ్ ఎదుట 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి దశరథం, అధ్యక్షుడు దువ్వ కనకరాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తాలో..**

హనుమకొండ చౌరస్తా : వినయ్‌భాస్కర్ గెలుపు అభివృద్ధికి మలుపు అని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, మేరుకుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, 30వ డివిజన్ అధ్యక్షుడు పొడి శెట్టి అనిల్‌కుమార్ కోరారు. హనుమకొండ చౌరస్తాలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, టైలర్‌స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గూడూరు ప్రభాకర్, రాఖేష్, సోమ వెంకట్, మురళి, పులి రజినీకాంత్, తాళ్ల శివ, రాయల రాకేశ్, పొడిశెట్టి నరసింహస్వామి పాల్గొన్నారు. అలాగే, కాపువాడలో కనుకుంట్ల ఉమాదేవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కుందారం సులోచన, మంజుల, సుమతి, దేవేంద్ర, జయ, అరుణ పాల్గొన్నారు.

**48వ డివిజన్‌లో..**

కాజీపేట : గ్రేటర్ 48వ డివిజన్ దర్గా ప్రాంతంలో వినయ్‌భాస్కర్ సతీమణి దాస్యం రేవతీ భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



కాజీపేట : ప్రచారం చేస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



హనుమకొండ చౌరస్తా : ప్రచారంలో కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు



కాజీపేట : 48వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం రేవతీ భాస్కర్